**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న మెదక్‌టుడే దినపత్రికలో విలేకరులుగా పనిచేయుటకు బ్యూరో, మండలలా , జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను.
కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

RNI NO,TELTEL/2023/88524
మెదక్ టుడే
తెలుగు దినపత్రిక MEDAK TODAY

Call us now!
9494117870



RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక...

బుధవారం, మార్చి 05 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 145


## రెండురోజులుగా ఢిల్లీలోనే సీఎం
## మిగిలిన మంత్రులు

### రాష్ట్రానికి రావాల్సిన వాటా, నిధుల కేటాయింపులపై విజ్ఞప్తులు


**హైదరాబాద్,మార్చి4:** ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన రెండోరోజు కొనసాగింది. కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీతో సీఎం, మంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై కేంద్రమంత్రి చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. 2014-15 సంవత్స రానికి సంబంధించి సేకరించిన ధాన్యం బకాయిలు రూ.1,468.94 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రికి వినతి చేశారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ. 343.27 కోట్లు విడుదల చేయా



లని విజ్ఞప్తి చేశారు. సీఎంఆర్ డెలివరి గడువును పొడిగించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. గత పదేళ్లుగా తెలంగాణలో ఎక్కడా కూడా రేషన్ కార్డు అమలుకాలేదని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు రేషన్ కార్డులను ఇచ్చేందుకు శ్రీకారం చుట్టింది. అందులో భాగ ంగానే రేషన్ కార్డుల ప్రక్రియను కూడా ముమ్మరం చేశారు. రేషన్ కార్డుల కోటా కింద రాష్ట్ర పౌరసరఫరాల శాఖకు ధాన్యం, సబ్సీడీని కేంద్రం ఇవ్వాల్సి ఉంటుంది. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధాన్యం సేకరణ పెద్ద ఎత్తున జరిగింది. దాదాపు 66.76లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేసింది.

## నేటినుంచి ఇంటర్ పరీక్షలు
### కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన బోర్డు

**హైదరాబాద్,మార్చి4:** తెలం గాణలో ఇంటర్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభంకానున్నాయి. రాష్ట్రవ్యా ప్తంగా మొదటి, ద్వితీయ సంవత్సరం కలిపి దాదా పు పది లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో అబ్బా యిలు 4,97,528 మంది ఉండగా.. అమ్మా యిలు 4,99,443 మంది ఉన్నారు. మొత్తం 1,532 కేంద్రాల్లో జరగనున్న పరీక్షల కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్టు ఇంటర్ బోర్డ్ ప్రకటించింది. ఈసారి పరీక్షా కేంద్రాల గుర్తింపు కోసం హాల్ టిక్కెట్లపై క్యూర్ కోడ్‌లను సైతం ముద్రించటం విశేషం. ఇక పేపర్ లీకేజీ, మాస్ కాపీయింగ్ వంటి సమస్యలు



తలెత్తకుండా సీసీ కెమెరా సర్వైలెన్స్, పెద్ద సంఖ్యలో స్క్వాడ్ లను సైతం ఏర్పాటు చేశామని ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య వివరించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహాణకు బోర్డ్ సర్వం సిద్ధం చేసిందని అన్నారు. మొదటి సంవత్సరం పరీక్షలు.. మార్చి 5వ తేదీ బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. అలాగే ద్వితీయ సంవత్సరం పరీక్షలు మార్చి 6వ తేదీ నుంచి మొదలవనున్నాయి. ఈ పరీక్షలు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది.

## పులిపిల్లలతో సరదాగా గడిపిన ప్రధాని
### పాలుపట్టి వాటితో ప్రేమ ప్రకటించిన మోడీ



**జామ్‌నగర్,మార్చి4:** పులి పిల్లలతో ప్రధాని మోడీ సరదాగా గడిపారు. వాటికి పాలు పట్టి తన ప్రేమను చాటారు. వంతారాలో పునరావాసం పొందుతున్న వివిధ జాతుల జంతువులతో ప్రధాని సన్ని హితంగా మెలిగారు. అక్కడ సింహాల పిల్ల లకు , జిరాఫీలకు ఆహారం అంది ంచారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడి యోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. గాయపడిన, ఇబ్బందుల్లో ఉన్న జంతువులను సంరక్షించే లక్ష్యంతో 'వంతారా' కార్యక్రమాన్ని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, రిలయన్స్ ఫౌండేషన్ డైరెక్టర్ అనంత్ అంబానీ ప్రారంభించారు. వన్యప్రాణుల రక్షణ, పునరావాసం, సంరక్షణ కేంద్రమైన ఈ వంతారాను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళవారం సందర్శించారు. ప్రధాని మోదీ ప్రస్తుతం తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. సోమవారం ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా గిర్ అడవుల్లో సఫారీకి వెళ్లారు. మంగళవారం జామ్‌నగర్‌లోని వంతారాను సందర్శించారు. వన్యప్రాణుల ఆసుపత్రిని, జంతువుల కోసం ఏర్పాటు చేసిన పశువైద్య సౌకర్యాలను వీక్షించారు. అంతే కాకుండా వైల్డ్‌లైఫ్ అనస్థీషియా, కార్డియాలజీ, నెఫ్రాలజీ, ఎండోస్కోపీ, డెంటిస్ట్రీ, ఇంటర్నల్ మెడిసిన్ మొదలైన అనేక విభాగాలను కూడా పరిశీలించారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ కానుక
### జీవో జారీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- మహిళా సమాఖ్యలకు ఆర్టీసీ అద్దె బస్సులు**

**హైదరాబాద్,మార్చి4:**అం తర్జా తీయ మహిళ దినోత్సవం సందర్భంగా తెలం గాణ మహిళ సమాఖ్యలకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. మహిళా సం ఘాలకు స్వయం ఉపాధిలో భాగంగా ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మంగ ళవారం అందుకు సంబంధించిన జీవోను రేవంత్ సర్కార్ జారీ చేసింది. తొలి విడతలో 150 మహిళా సమాఖ్యలకు 150 ఆర్టీసీ బస్సులు కేటాయించనున్నారు. ప్రతి నెల ఒక్కో బస్సుకు అద్దె కింద రూ. 77,220 చెల్లిం చనుంది.




ఇక బస్సుల కొనుగోలు కోసం మహిళా సంఘాలకు బ్యాంకు గ్యారంటీ సైతం ప్రభుత్వం ఇవ్వనుంది. దీంతో దేశంలోనే తొలిసారిగా మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులను నడపనున్నాయి. ఆ రోజు సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్ మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల ్గొన్ని.. ఈ బస్సులను ప్రారంభించనున్నారు. ఆ తర్వాత మిగిలిన మండల సమాఖ్యలకు 450 ఆర్టీసీఅదదె బస్సులను కేటాయిం చనున్నారు. మరోవైపు సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన అనంతరం.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరిట మహాలక్ష్మి పథకాన్ని చేపట్టారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయా ణిస్తున్నారు. అయితే ఈ పథకం వల్ల రాష్ట్రంలోని మహిళలు.. ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. ఇక అంతకు ముందు కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఉచిత బస్సు ప్రయాణాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రకట ించింది. క్కడ సైతం ఆ పార్టీ అధికారంలోకి రావడంతో.. తెలంగాణలో సైతం తమ పార్టీ అధికారంలోకి వస్తే.. ఈ పథకాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది.



## కెసిఆర్ అసెంబ్లీకి రావడం లేదు
### హైకోర్టులో పిటిషన్ దాఖలు

**హైదరాబాద్,మార్చి4:**భారాస అధి నేత, ఎమ్మెల్యే కేసీఆర్ అసెంబ్లీకి రావట్లేదంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. విజయ్‌పాల్‌రెడ్డి వేసిన ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యంపై కోర్టులో విచారణ జరిగింది. ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీ ఆర్.. అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలను లేవ నెత్తాల్సిన బాధ్యత ఆయనపై ఉందని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. కొన్ని నెలలుగా ఆయన అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొ నడం లేదని, ఇలా సమావేశాలకు హాజరు కాకు ంటే చట్ట ప్రకారం అనర్హుడిగా ప్రకటించవ చ్చున్నారు.

## ఉద్యోగార్థుల వయోపరిమితి పెంపు

**అమరావతి,మార్చి4 :** ప్రభుత్వ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు వయోపరిమితిని పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నాన్ యూనిఫామ్ ఉద్యోగాలకు వయోపరిమితి 34 నుంచి 42 ఏళ్లకు, యూనిఫామ్ ఉద్యోగాలకు వయోప రిమితి రెండేళ్లు పెంచుతూ నిర్ణయం తీస ుకు ంది. ఈ ఏడాది సెప్టెంబరులో జరిగే నియా మ కాలకు వయోపరిమితి పెంపు వర్తిస్తుందని ప్రభు త్వం తెలిపింది. ఏపీపీఎస్సీతో పాటు పలు ఏజెన్సీలు నిర్వహించే డైరెక్ట్ రిక్రూట్మెంట్ పరీక్షలకు సైతం ఈ వయోపరిమితి పెంపు వర్తించనుంది.

### ప్రైవేట్ ఆస్పత్రులకు అనుకూలంగా ప్రభుత్వ విధానాలు
## రాష్ట్రప్రభుత్వాల తీరుపై సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ,మార్చి4:**అందుబాటు ధరల్లో వైద్య సంరక్షణ, సదుపాయాలు అందిం చడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే.. ప్రైవేట్ ఆసుపత్రులకు ప్రోత్సాహకంగా మారిందని విమర్శించింది. ప్రైవేట్ ఆసుపత్రులన్నీ రోగులు, వారి బంధువులతో బలవంతంగా అధిక ధరలతో మందులు కొనుగోలు చేయిస్తున్నాయంటూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై మంగళవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. తమ పార్మసీల నుంచి మందులు కొనుగోలు చేయాలంటూ.. రోగులను బలవంతం చేయకుండా ప్రైవేట్ ఆసుపత్రులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. వీటిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని తన పిటిషన్‌లో స్పష్టం చేశారు. దీంతో రోగులు దోపిడికి గురవుతున్నారని



పేర్కొన్నారు. అయితే పిటిషనర్ వాదనతో సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకీభవించింది. రోగులకు సూచించిన ఔషధం వేరే పార్మసీలో స్వల్ప ధరకు లభ్యమవుతుంటే.. దానిని తమ పార్మసీలోనే కొనుగోలు చేయాలంటూ ప్రైవేట్ ఆసుపత్రులు రోగులపై ఒత్తిడి తీసుకు రాకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మాజంలోని పేద వర్గాలకు ప్రాణాధార మందులు అందుబాటు ధరల్లో లభించడం కష్టమై పోయిందంటూ వ్యాఖ్యానించింది. పౌరులు ఈ రకమైన దోపిడికి గురి కాకుండా రక్షించేందుకు తగిన మార్గ దర్శకాలను రూపొందించాలంటూ కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే గతంలో ఇదే అంశంపై పలు రాష్ట్రాలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. వాటికి ఒడిశా, ఛత్తీస్‌గఢ్, బిహార్, అరుణాచల్ ప్రదేశ్, తమిళనాడు, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు స్పందించాయి. క్రమంలో కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలు చేశాయి. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ధరల నియంత్రణపైనే తాము ఆధారపడతామని ఆయా రాష్ట్రాలు స్పష్టం చేశాయి. అత్యవసర మందులు అందుబాటు ధరల్లో లభ్యమయ్యేలా చూసేందుకు వాటి ధరలు నిర్ణయించినట్లు తెలిపాయి. అయితే ఆసుపత్రిలోనే మందులు కొనుగోలు చేయాలనే ఒత్తిడి ఏమి లేదని సుప్రీంకోర్టుకు కేంద్రం తెలిపింది.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై విచారణ
### నోటీసులు జారీ చేసిన సుప్రీం ధర్మాసనం

**న్యూఢిల్లీ,మార్చి4:** బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ భారాస కార్యని ర్వా హక అధ్యక్షుడు కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశి క్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. గత విచారణ సందర్భంగా ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోడానికి ఎంత సమ యం తీసుకుంటారో స్పీకర్‌తో సంప్రదించి వివరాలు అందించాలని ధర్మాస నం ఆదేశించింది. కౌంటర్లు దాఖలు చేయడానికి ఇప్పటి వరకు తమకు ఎలాంటి నోటీసులు రాలేదని, సాంకేతికంగా ఇది గమనిం చాల్సిన విషయమని రాష్ట్ర ప్రభుత్వం, అసెంబ్లీ కార్యదర్శి తరపు న్యాయవాదులు ధర్మాసనం దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం.. రాష్ట్ర ప్రభుత్వం, అసెంబ్లీ స్పీకర్, కార్యదర్శి, 10 మంది ఎమ్మెల్యేలు, కేంద్ర ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. ఈనెల 22లోపు నోటీసులకు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టిన్ మాహిస్ జార్జ్‌ల ధర్మాసనం మార్చి 25కి వాయిదా వేసింది.



## అన్ని రాష్ట్రాల్లో శ్రీవారి ఆలయాలు
### స్థలాలు కేటాయించాలంటూ ఛైర్మన్ లేఖలు



**తిరుమల,మార్చి4:** దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణానికి ఉచితం గా స్థలం కేటాయించాలని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు కోరారు. ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఆయా రాష్ట్రాల ముఖ్యమ ంత్రులకు లేఖ రాశారు. దేవాల యాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు.. సమాజ అభివృద్ధికి దోహదపడతాయి. దేశాభివృద్ధిలో టెంపుల్ టూరిజం ప్రత్యేక పాత్ర పోషి స్తోంది. ఆధ్యాత్మికత వైపు అందరూ అడుగులు వేస్తున్నారు. ప్రతి రాష్ట్ర రాజ ధానిలో వేంకటేశ్వరస్వామి ఆలయం ఉండాలి. కోట్లాది మంది భక్తులు దేవాలయాలకు విరాళాలు ఇస్తున్నారు. వాటిని విద్య, వైద్యం సహా ఇతర సేవా కార్యక్రమాల కోసం ఖర్చు చేస్తున్నాం. మన సంస్కృతి, వారసత్వ పరిరక్షణకు దేవాలయాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని లేఖలో పేర్కొన్నారు.

## కొనసాగుతున్న గ్రాడ్యుయేట్
## ఎమ్మెల్సీ లెక్కింపు

**హైదరాబాద్,మార్చి4:** తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించగా.. రెండు చోట్ల ఫలితం తేలిపోయింది. నల్గొండ, ఖమ్మం, వరంగల్ టీచర్ల ఎమ్మెల్సీ స్థానంలో పీఆర్‌టీయూ నేత శ్రీపాల్ రెడ్డి గెలవగా.. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీగా బీజేపీ బలపర్చిన మల్క కొమరయ్య విజయం సాధించారు. ఇక కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల స్థానానికి జరిగిన ఎన్నికకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కొనసా గుతోంది. తుది ఫలితం రావడానికి అర్థరాత్రి అయ్యే అవకాశం ఉంది. పట్టభద్రులు



ఎవరికి పట్టం కట్టారనేది ఉత్కంఠ రేపు తోంది. బ్యాలెట్ పేపర్లు కట్టే సమయంలో కౌంటింగ్ ఏజెంట్లు చూడగా మొదటి ప్రాధాన్యత ఓట్లు బీజేపీ అభ్యర్థికి ఎక్కువ పడ్డాయనే ప్రచారం జరుగుతోంది. మొదటి ప్రాధాన్యత ఓట్లు అంజిరెడ్డికి ఎక్కువ పడ్డాయని, ఆ తర్వాత స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఉంటారని, మూడో స్థానంలో బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ ఉండే అవకాశం ఉంటుందనే చర్చ జరుగుతోంది. తొలి ప్రాధాన్యత ఓటులో ఏ అభ్యర్థి కోటా ఓట్లు సాధించే అవకాశం లేదని, ఈక్రమంలో రెండో ప్రాధాన్యత ఓటు కీలకం కానుందనే చర్చ జరుగుతోంది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో త్రిముఖ పోటీ నెలకొంది.

# మహిళలను వ్యాపార వేత్తలు చేయడమే లక్ష్యం

**ఎలాంటి తనఖా లేకుండా రుణాలు మంజూరు చేస్తున్నాం యూనియన్ బ్యాంక్ హైదరాబాద్ ఫీల్డ్ జనరల్ మేనేజర్ గామి**







**సిద్దిపేట జిల్లా**
మహిళలను వ్యాపార వేత్తలు చేయడమే లక్ష్యంగా వారికి ఎలాంటి తనఖాలు లేకుండా రుణాలు మంజూరు చేస్తున్నామని యూనియన్ బ్యాంక్ హైదరాబాద్ ఫీల్డ్ జనరల్ మేనేజర్ అధికారి గామి అన్నారు. మంగళవారం సిద్దిపేట పట్టణంలోని విపంచి ఆడిటోరియంలో రీజనల్ హెడ్ ఈ. వికాస్ ఆధ్వర్యంలో మెగా రుణమేళా ను నిర్వహించి, పలువురు మహిళలకు, సంఘాలకు రుణపత్రాలను అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు స్వయం సమృద్ధి సాధించేందుకు తోడ్పాటు ను అందిస్తామని, వారు తమ కాళ్ల మీద తాము నిలబడుతూ ఆర్థికంగా నిలదొక్కుకోవడమే కాకుండా మరికొంత మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని సూచించారు. ప్రభుత్వం బ్యాంకుల సహకారంతో అందిస్తున్న పథకాలు, రుణాలు వినియోగించుకొని ఆర్థికంగా వృద్ధి సాధించాలని అన్నారు. సిద్దిపేటలో రుణ సదుపాయాల కోసం 65 శాఖలు ఉన్నాయని, ఎంఎస్ఎంఈ సపోర్టు తో రూ.50 వేల నుండి రూ.5 కోట్ల వరకు ఉచిత రుణాలు మంజూరు చేయబడతాయన్నారు. పీఎంఎస్బీవై, పీఎం జెజెవై, విశ్వకర్మ, పీఎంఈజీపీ, ముద్ర వంటి పథకాల క్రింద రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్టిక్ మేనేజర్ హరి బాబు, రీజినల్ హెడ్స్ స్థానిక బ్రాంచ్ మేనేజర్లు ఎం ఎస్ ఎం ఈ రుణగ్రహితులు తదితరులు పాల్గొన్నారు...

# ఆహా ఏమి రుచి ఓహెూ ఏమి అధికారులు

**ప్రభుత్వ స్థలమే అని తేల్చిన అధికారులు. ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవడం కష్టమేనా ?స్థలాన్ని ఎప్పుడు స్వాధీన పరుచుకుంటారు ?ఆర్ అండ్ బి రోడ్డు స్థలాన్ని ఆక్రమించి వ్యాపారాలు ప్రభుత్వ స్థలాన్ని స్వాధీన పరచుకుపోవడానికి కారణమేంటి ?ఇది ఇలాగే వదిలేస్తే ప్రతి ఒక్కరూ ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసే అవకాశం ?ప్రభుత్వ స్థలంలోనే అక్రమ కట్టడం మెరుగులు దిద్దుతున్న యజమాని మమ్ములను ఎవరు ఏమి చేయలేరు అవేమి మాకు వర్తించవు అంటూ వాళ్ళ పనులు వాళ్ళు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో అధికారులు**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
**మార్చి 04.** కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ప్రశాంత్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో గత మూడు సంవత్సరముల క్రితం మెయిన్ రోడ్డు ప్రక్కన బెతనియ చర్చి ప్రక్కన ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం మొదలుపెట్టారు. ఆనాడు పంచాయతీ రెవెన్యూ అధికారులు స్పందించి అక్కడ ఇది ప్రభుత్వ స్థలమని బోర్డు పెట్టడం జరిగింది. ఎట్టకేలకు బోర్డుని తీసివేసి నిర్మాణం మాత్రం వేగవంతంగా పూర్తి చేశారు. ఆనాటి నుండి దానిలోకి ఎవరు రాలేని పరిస్థితి. ఎందుకంటే అది అక్రమ నిర్మాణం ప్రభుత్వ స్థలంలో కట్టారు దానికి ఎటువంటి అనుమతులు లేవు కాబట్టి .దానిలోకి కిరాయికి కూడా ఎవరు రాని పరిస్థితి ఉండేది. మరి ఏమి జరిగిందో ఏమో కానీ నేడు ఆ భవంతి ప్రారంభోత్సవం ఐ అనుమతులు లేని రెస్టారెంట్ నిర్మించడం జరిగింది. గత కొన్ని నెలలుగా దినపత్రికలలో ప్రచురిస్తున్నప్పటికీ ప్రచురించినప్పటికీ అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలంలోనే కట్టారని కలెక్టర్ కి నివేదిక సమర్పించిన చుంచుపల్లి రెవెన్యూ అధికారులు. అవేమీ మాకు పట్టనట్టు దాని యజమాని నిర్మాణాన్ని ఇంకా మెరుగులు దిద్దుతూ వేగవంతం చేస్తున్నాడు. ఇదేమి కండ్లకు కనిపించనట్లు పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ స్థలమని తేల్చిన రెవెన్యూ అధికారులు మరి ప్రభుత్వ స్థలాన్ని ఎప్పుడు స్వాధీన పరుచుకుంటారు అని ఎదురు చూస్తున్నా ప్రజలు. ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడం అని తేల్చిన అధికారులు స్థలాన్ని ఎందుకు స్వాధీనపరచకోవడం లేదు. అంటున్న స్థానికులు. అప్పుడు ప్రభుత్వ స్థలము అయినప్పుడు ఇప్పుడు ఎలా వారి సొంతమవుతుంది అనుకుంటున్న ప్రజలు. చిన్న ప్రభుత్వ స్థలంలో ఎవరైనా నిరుపేదలు వేసుకుంటే ఆగమేఘాలమీద వచ్చి హడావిడి చేసే అధికారులు నేడు నేషనల్ హైవే రోడ్డు ఆనుకొని ఎంతో విలువైన స్థలం కబ్జా చేసి భవంతిని నిర్మించి దానిలోకి ప్రవేశిస్తున్నప్పటికీ అధికారులు అడ్డు చెప్పకపోవడం ఏంటో అర్థం కాని పరిస్థితి. అప్పుడు దానికి ఏమీ లేక ఆనాటి సెక్రటరీ ఎటువంటి అనుమతులు వారికి ఇవ్వలేదు మరి ఇప్పుడు ఏమైనా వారికి స్పెషల్ గా ప్రభుత్వ స్థలంలో కట్టుకున్నారు కదా అని ఏమైనా అనుమతులు ఇచ్చారా తెలియాల్సి ఉంది. మరి ఇలా ప్రభుత్వ స్థలాలు ఎవరికి వచ్చినట్టు నచ్చినట్టు వారు కట్టుకుంటే పర్వాలేదా ఉన్నవారు కట్టుకుంటేనే అధికారులు ఏమనరా..లేక ఎవరైనా ప్రభుత్వ స్థలాలలో కట్టుకోవచ్చా అధికారులు తెలియజేస్తే బావుంటది అంటున్న ప్రజలు. ఏది ఏమైనా అప్పటికి ఆ స్థలం ప్రభుత్వ స్థలం అని పంచాయతీ అధికారులకు రెవెన్యూ అధికారులకు అందరికీ తెలుసు అదే కలెక్టర్ గారికి కూడా నివేదిక అందజేశారు. ఈ ప్రజా పాలనలో పరిపాలన కొనసాగుతుందా అనే అనుమానాన్ని వ్యక్తం చేస్తున్న ప్రజలు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ అధికారులు స్పందించి ఆ ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాల్సింది కోరుతున్న ప్రజలు

# జాతీయ న్యాయసేవాధికార సంస్థ వారి ఆదేశాలమేరకు ఈనెల 8 వ తేదిన మెదక్ జిల్లాలోని అన్ని న్యాయస్థానాలలో లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది.

**సీనియర్ సివిల్ జడ్జి జితేందర్ తెలిపారు.**




**మెదక్ మార్చి 4 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
మంగళవారం మెదక్ కోర్టు ఆవరణ నుండి సీనియర్ సివిల్ జడ్జ్ జితేందర్ ఈనెల 8న జరుగు లోక్ అదాలత్ పై ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీమార్గమే రాచమార్గము అనే సదుద్దేశ్యంతో కక్షిదారులకు త్వరిత మరియు సమ్మతమైన న్యాయం సులువుగా అందుబాటులో ఉండాలని దేశవ్యాప్తంగా ఈనెల 08 జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది. జిల్లా న్యాయసేవాధికార సంస్థ గౌరవ చైర్ పర్సన్ గారి ఆదేశాలమేరకు కక్షిదారుల సౌకర్యార్థం ఈ నెల 1వ తేది నుంచే లోక్ అదాలత్ బెంచీలను ఆయా న్యాయస్థానాలలోనే ఏర్పాటు చేశామని చెప్పారు.. వివాహ సంబంధ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, భూమి తగాదాలు, డబ్బు తగాదాలు, ప్రమాదాల పరిహారం కేసులు, చిన్న చిన్న క్రిమినల్ కేసులు ఇలా వివిధ రకాల కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ఒక సుహృద్భావ మార్గం. అని అన్నారు అంతేకాకుండా కోర్టులో కేసువేసే అర్హత కలిగిన సమస్య ఏదైనా కేసు వేయకుండా ప్రిలిటిగేషన్ సెటిల్మెంట్ ద్వారా ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. క్షణిక ఆవేశాలకు పోయి, పగలు, పంతాలు పెంచుకొని కేసుల్లో ఇరికితే, పోలీస్ స్టేషన్లు కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉం డదని, విలువైన సమయం, మనశాంతి మరియు డబ్బు కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. పేదరికరం తో ఉన్నటువంటి వారు, న్యాయ సహాయం కావాల్సిన వారు జిల్లా న్యాయసేవాధికార సంస్థను నేరుగా సంప్రదించాలని తెలిపారు.

# రేపటి నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు

**కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి పరీక్షలు జరిగే ప్రదేశాలలో (163) సెక్షన్ అములులి 2025-ఇంటర్మీడియట్ పరీక్ష నిర్వహ ణకు పరీక్ష కేంద్రాల పరిశీలన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**






**మెదక్ మార్చి 4 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
మార్చి 05 నుంచి 23 వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షల -2025 నిర్వహణకు మంగళవారం జిల్లా కేంద్రంలో.కొల్చారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రేపు జరగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలకు (30) సెంటర్లలో ఇంటర్ మొదటి సంవత్సరం-6066, రెండవ సంవత్సరం- (6418) మంది విద్యార్థులు పరీక్ష వ్రాయనున్నారని తెలిపారు.ఇందులో జనరల్ 11408 మంది , ఒకేషనల్-1026 మొత్తం జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం, ఒకేషనల్ మొత్తం కలిపి-12484మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉందని చెప్పారు.పరీక్ష నిర్వహణ కోసం పరీక్ష కేంద్రాల నియమనిబంధనల ప్రకారం అందులో ఉండాల్సిన మౌలిక వసతుల గురించి ఆరా తీశారు. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందీ లేకుండా పరీక్ష రాసేందుకు వీలుగా బెంచీలు, కుర్చీలు, తాగునీరు, మూత్రశాలలు, సీసీ కెమెరాల పనితీరు, తరగతి గదులు, లైటింగ్, ఫ్యాన్లు, విద్యుత్ సరఫరా, తదితరాల వంటి సౌకర్యాలను పర్యవేక్షించి, సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు .ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతం చరాదన్నారు. పరీక్షలు నిర్వహించి ఏరియాలలో జిరాక్స్ దుకాణాలు మూసివేయాలని పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో పరీక్ష పేపర్లను తరలించాలని సంబంధిత అధికా రులకు సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట కుల్చారం తాసిల్దార్ గఫార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## లిప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సెల్ కాన్ఫరెన్స్ ద్వారా అధికారులు ఆదేశించారు





**మెదక్ మార్చి 4 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
మంగళవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరం నుండి సెల్ కాన్ఫరెన్స్ ద్వారా ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణలో పాల్గొనే అధికారులకు పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాలలో సీనియర్ పర్యవేక్షకులు, శాఖ అధికారులు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు అదేవిధంగా సిట్టింగ్స్ స్క్వాడ్ కూడా నియమించమన్నారు. . విద్యార్థుల సౌకర్యార్థం ఆయా సమయాల్లో ఆర్టీసీ బస్సులు ఏర్పాటు, పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం, వైద్య శిబిరం ఏర్పాటు వంటివి చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను బిఐఈ లింకు ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చు అన్నారు. పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సెల్ ఫోన్లు గాని ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు గాని పరీక్ష కేంద్రాలలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. పరీక్ష సమయాల్లో163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, పరిసరాల్లోని జిరాక్స్ సెంటర్లను మూసి వేయించడం జరుగుతుం దన్నారు.పరీక్షలు వ్రాసే విద్యార్థులకు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాసే విధంగా అన్ని విధాల ఏర్పాట్లు చేపట్టామన్నారు.

# బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య నేపథ్యంలోతిమ్మాపూర్ బీజేపీ శ్రేణుల సంబరాలు

**అలుగునూర్ చౌరస్తాలో టపాసులు కాల్చి.. భారీ విజయోత్సవ వాహన ర్యాలీ చేపట్టిన తిమ్మాపూర్ బిజెపి మండల శాఖ**



**తిమ్మాపూర్** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా మల్క కొమురయ్య గెలుపొందిన సందర్భంగా మంగళవారం తిమ్మాపూర్ బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. తిమ్మాపూర్ కేంద్రం నుండి సుమారు 100 బైక్ లతో ర్యాలీ బయలుదేరిన బీజేపీ కార్యకర్తలు అల్గునూర్ లో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.మండలం అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పోరాడేది బీజేపీ యే అని గుర్తించిన ఉపాధ్యాయులు తపస్ బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య ను మొదటి ప్రాదాన్యత ఓటుతో గెలిపించి ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజలకు తెలిసేలా చేశారని అన్నారు. 317 జివో రద్దు కోసం బీజేపీ అధ్యక్షునిగా ఉన్న సమయంలో బండి సంజయ్ చేసిన నిరసన దీక్ష తో నాటి బిఆర్ఎస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని పేర్కొన్నారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అలాగే చేస్తుందని త్వరలో మూల్యం చెల్లించుకుంటుందన్నారు. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్యను భారీ మెజారిటీతో గెలిపించిన ఉపాధ్యాయులందరికీ బిజెపి తిమ్మాపూర్ మండల శాఖ పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.అలాగే మల్కా కొమురయ్య గెలుపు కొరకు అహర్నిశలు కృషిచేసిన బిజెపి నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ అనుబంద విభాగాలకు, ముఖ్యంగా తపస్ బాధ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,బిజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,దళిత మోర్చా అధ్యక్షులు ఎల్కపల్లి స్వామి, ఓబీసి మోర్చా అధ్యక్షులు దుర్శెట్టి రమేష్, కిసాన్ మోర్చా నాయకులు బుర్ర శ్రీనివాస్,మధుకర్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్





**పటాన్ చెరు :**
పటాన్ చెరు నియోజ కవర్గం అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన మహెూ త్సవంలో ఎమ్మెల్యే గూడెం మహి పాల్ రెడ్డి పాల్గొని ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. అమ్మవారి కృపతో ప్రజలం దరూ సుఖసంతోషాలతో ఆయురా రోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నూతన దేవా లయాల నిర్మాణాలకు సంపూర్ణ సహ కారం అందిస్తు న్నామని తెలిపారు. దేవానంద్, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణ, వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు తదితరులు, పాల్గొన్నారు.

# యువత స్వయంకృషితో ఎదగాలి

**- పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్**
**- నూతన డ్రై క్లీనింగ్ షాప్ ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపిన 'కాట'**





**పటాన్ చెర :**
పటాన్ చెరు నియోజకవర్గం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామంలో గడ్డమీది రాజు నూతనంగా ఏర్పాటు చేసిన డ్రై క్లీనింగ్ షాప్ను పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... యువత స్వయం ఉపాధి, అవకాశాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందాల న్నారు. తాము ఉపాధి పొందడంతోపాటు మరో పది మందికి ఉపాధి అవకాశాలు కల్పించా లన్నారు. నాణ్యమైన సేవలతో వినియోగ దారుల మన్ననలను పొందాలన్నారు. శరవే గంగా అభివృద్ధి చెందుతున్న మాదారం గ్రామంలో అన్ని రకాల వ్యాపారాలకు అనువుగా ఉంటుందన్నారు. స్వయం ఉపాధి మార్గాలు ఎంచుకోవడం ద్వారా కుటుంబానికి ఆసరాగా నిలవ వచ్చని తెలిపారు. ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న గ్రామం, పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మరింత అభివృద్ధి చెందుతుందనిన్నారు. యువత నైపుణ్యాలు పెంపొందించుకొని ఉత్తమ మానవ వనరులుగా తయారు కావాలని సూచించారు. ఎంచుకున్న రంగంలో అభివృద్ధి చెందేందుకు కృషి చేయాలని సూచించారు.స్వయం ఉపాధి ద్వారా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో కొత్త వ్యాపా రాలను ప్రారంభించడం సంతోషకరమనిన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వద్దే కృష్ణ, ఉపాధ్యక్షులు కాలాల్ రాజు గౌడ్, సుధాకర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ శశిధర్ రెడ్డి, సుధాకర్ యాదవ్, సీతారాం సింగ్, సీతారాం యాదవ్, రాజేందర్ సింగ్, కుమార్, లింగం, నరసింహ, రామకృష్ణ, లక్ష్మణ్, కిషోర్, రాజు, నర్సింగరావు, గణేష్, వెంకటేష్ గౌడ్, కృష్ణ, చందు, సంతోష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

మెదక్ టుడే
MEDAK TODAY
బుధవారం, మార్చి 05 2025

# సమ్మర్ యాక్షన్ ప్లాన్ ను సమర్ధవంతంగా నిర్వహించేలా చర్యలు

**మెదక్ జిల్లాలో విద్యుత్తు సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా పక్కా ప్రణాళిక**
**మెదక్? జిల్లా అధికారులతో సమీక్షించిన విద్యుత్తు శాఖ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి**
**సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా మెదక్**



మెదక్ మార్చి 4 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి

జిల్లా వ్యాప్తంగా విద్యుత్తు వినియోగదారులకు ప్రస్తుత వేసవి కాలంలో రెప్పపాటు కూడా విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలగకుండా... నాణ్యమైన విద్యుత్తును నిరంతరంగా సరఫరా చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు అందుకు అధికారుల బృందం ముందస్తుగానే ప్రణాళిక సిద్ధం చేసిందని విద్యుత్తు శాఖ మెదక్? రూరల్? జోన్? చీఫ్? ఇంజనీర్? యు.బాలస్వామి అన్నారు. మంగళవారం మెదక్? జిల్లా విద్యుత్తు సర్కిల్? (ఎస్?ఈ) కార్యాలయంలో జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్? ఇంజనీర్? (ఎస్?ఈ) శంకర్? ఆధ్వర్యంలో జిల్లాలోని డీఈలు, ఏడీఈలు, ఏఈలతో సమ్మర్? యాక్షన్? ప్లాన్?లో భాగంగా చీఫ్? ఇంజనీర్? బాలస్వామి ప్రత్యేకంగా సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చీఫ్? ఇంజనీర్? బాలస్వామి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వేసవి కాలంలో విద్యుత్తు సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా...రెప్పపాటు కూడా విద్యుత్తు సరఫరాలో ఇబ్బంది తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని అందుకు అధికారులు, సిబ్బంది పకడ్బందీగా పక్కా ప్రణాళిక రూపొందించారని తెలిపారు. సమ్మర్? యాక్షన్? ప్లాన్?కు సంబంధించి మెదక్? జిల్లా వ్యాప్తంగా జిల్లా స్థాయి అధికారుల నుంచి మొదలుకొని గ్రామంలోని ప్రతి ఒక్క సిబ్బందికి ఇప్పటికే అన్ని రకాల ఆదేశాలు జారీ చేయగా అందుకు అనుగుణంగా వారు సైతం ప్రణాళిక బద్దంగా వారి విధులను నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. దీంతో పాటు ప్రస్తుత వేసవి కాలంలో జిల్లాలోని విద్యుత్తు వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును నిరంతరంగా సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. దీనికై ఇప్పటికే రూ.2 కోట్ల వ్యయంతో పాతూరు విద్యుత్తు సబ్?స్టేషన్?లో కొత్తగా 5 ఎంవీఏ పవర్? ట్రాన్స్?ఫార్మర్?ను (పీటీఆర్?), ర్యాలమడుగు విద్యుత్తు సబ్?స్టేషన్?లో 3.5 ఎంవీఏ పవర్? ట్రాన్స్?ఫార్మర్ల (పీటీఆర్?)లను ప్రారంభించడం జరిగిందని బాలస్వామి వివరించారు. దీంతో ఆయా ప్రాంతాల్లో ఇప్పటి వరకు ఉన్న కొద్దిపాటి విద్యుత్తు సమస్యలు సైతం తీరుతాయని తెలిపారు. మెదక్? జిల్లాలోని మరికొన్ని సబ్?స్టేషన్లలో గతంలో విద్యుత్తు వినియోగాన్ని... ప్రస్తుత వేసవి కాలంలో విద్యుత్తు వినియోగాన్ని అంచనా వేసినట్లు.. అందుకు అవసరమైతే సబ్?స్టేషన్లలో సరిపడా విద్యుత్తు అందించే పవర్? ట్రాన్స్?ఫార్మర్లను (పీటీఆర్?)లను ఏర్పాటు చేసేందుకు కూడా అవసరమైన చర్యలు తీసుకుంటామని చీఫ్? ఇంజనీర్? బాలస్వామి పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లాలోని అన్ని సబ్?స్టేషన్ల ద్వారా పూర్తి స్థాయిలో విద్యుత్తు అందించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఈ విషయంలో జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి అధికారులు, సిబ్బంది సమ్మర్? యాక్షన్? ప్లాన్?లో సంసిద్ధంగా ఉన్నారని తెలిపారు. అలాగే మెదక్? జిల్లాలోని మెదక్? పట్టణంలో, మెదక్? మండలంలోని బాలానగర్?లో నూతనంగా విద్యుత్తు సబ్?స్టేషన్లను నిర్మించడంతో ముందు ఎక్కడ కూడా విద్యుత్తు సరఫరాలో ఇబ్బందులు తలెత్తవని అందుకుఅవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు వెల్లడించారు. దీంతో పాటు జిల్లాకు అవసరమైన అదనపు విద్యుత్తు ట్రాన్స్?ఫార్మర్లు, పీటీఆర్?లు పూర్తిస్థాయిలో అందించడం జరుగుతుందని చీఫ్? ఇంజనీర్? బాలస్వామి తెలిపారు. దీంతో పాటు జిల్లాలో విద్యుత్తు సామాగ్రి స్టోర్స్? కూడా అతి త్వరలోనే రానుందని దీంతో ఏమైనా సమస్యలు, అవసరమైన విద్యుత్తు సామాగ్రి ఉంటే దూర ప్రాంతాలకు వెళ్ళకుండా ఇక్కడ నుంచే తీసుకోవడానికి వీలుంటుందని అన్నారు. మెదక్? జిల్లాలో నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్తు అందచేయడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వహిస్తున్నారని... ప్రస్తుత వేసవి కాలంలో మూడు నెలల పాటు వర్షాకాలంలో కూడా అధికారులు, సిబ్బంది విద్యుత్తు వినియోగదారులకు, రైతులకు అందరికీ అందుబాటులో ఉండి సేవలందించాలని చీఫ్? ఇంజనీర్? బాలస్వామి సూచించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమీక్ష సమావేశంలో మెదక్? విద్యుత్తు శాఖ జిల్లా సూపరింటెడెంట్? శంకర్?తో పాటు జిల్లాలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్? ఇంజనీర్లు (డీఈలు) చాంద్?పాషా, గరుత్మంతరాజు, శ్రీనివాసరావు, ఏడీఈలు మోహన్?బాబు, ఆయా మండలాల ఏఈలు, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఉక్రెయిన్ ఖ'నిజాల'పై కన్నేసిన అమెరికా

అమెరికా ఏమి చేసినా, ఎవరికి సహాయం అందించినా, దాని వెనుక యూఎస్ వ్యాపార ధోరిణి కనిపిస్తుంది. మీకు సాయం చేస్తే "మాకేంటి" అంటున్నాడు టెంపరి ట్రంప్. గత శుక్రవారం అమెరికా ఓవల్ కార్యాలయంలో టెలివిజన్ కెమెరాల ముందు జరిగిన ఉక్కెయిన్ జెలెన్స్కీ, యూఎస్ డొనాల్డ్ ట్రంప్ మధ్య ఒప్పంద సమావేశం వేడి వేడి వాదనలతో మధ్యలోనే సంతకం చేయకుండా అవమానకరంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు వెళ్లి పోవడం చూసాం. మీకు మేం యుద్ధానికి అవసరమైన మిలటరీ సహాయం చేస్తాం, ఐతే మాకు దానికి ప్రతిఫలంగా మీ వద్ద ఉన్న అపార ఖనిజ సంపదను తోడుకునే ఒప్పందంపై సంతకం చేయమంటా యూఎస్ ట్రంప్ ఉక్రెయిన్ జెలెన్స్కీని బెదిరించడం, వారు చేస్తున్న యుద్ధాన్ని ఆసరాగా చేసుకొని వారి సంపదను మింగేయాలని చూస్తున్న అగ్రరాజ్య తోలు తొడుక్కున్న అమెరికా అసలైన స్వభావం బట్టబయలు కావడం ఆశ్చర్యకరంగా ఉన్నది. యూరోప్ దేశాల్లో అత్యంత ఖనిజ నిల్వలు ఉన్న దేశంగా ఉక్రెయిన్‌పై అమెరికా, రష్యా, చైనా లాంటి దేశాలు డేగ కళ్లతో తమ కపట ప్రేమను ప్రదర్శించడం లేదా యుద్ధం అంటూ కత్తి దూయడం చూస్తున్నాం. విలువైన ఖ'నిజాల' నెలవు ఉక్రెయిన్:అత్యాధునిక డిజిటల్ యుగం కోరుకుంటున్న లిథియం, టైటానియం, యురేనియం లాంటి అత్యంత విలువైన 50కి పైగా ఖనిజ నిక్షేపాల నెలవుగా పేరొందిన ఉక్రెయిన్ నేలలో ప్రపంచ ఖనిజ నిక్షేపాల్లో 5 శాతం వరకు ఉన్నట్లు గ్రహించిన ప్రపంచ అగ్ర దేశాలు తమ ఖనిజ ప్రేమను ఒలకబోస్తున్నారు. అమెరికా ప్రభుత్వం ప్రకారం ఉక్రెయిన్‌లో ఉన్న 50కి పైగా ముఖ్య ఖనిజాల్లో దాదాపు 23 ఖనిజాలను యూఎస్ దోచుకోచూస్తున్నట్లు అర్థం అవుతున్నది. ఏరోస్పేస్/మిలటరీ పరికరాల తయారీలో వాడే టైటానియం, విద్యుత్ వాహనాల బ్యాటరీల్లో వినియోగించే గ్రాఫైట్, బ్యాటరీల్లో వాడే లిథియం, రక్షణ చెలీ కమ్యూనికేషన్ రంగంలో వినియోగించే బెరిలియం, అణువిద్యుత్/అణ్వాయుధాల తయారీలో ఉపయోగించే యురేనియం, ఎలక్ట్రానిక్స్/పునరుత్పాదక శక్తి/రక్షణ పరిశ్రమల్లో వాడే రేర్ ఎర్త్ (విరళ మృత్తికలు) మూలకాలు ప్రపంచ మార్కెట్‌లో ఎంతో డిమాండ్‌ను కలిగి ఉన్నాయి. ఉక్రెయిన్‌లో 19 మిలియన్ టన్నుల గ్రాఫైట్ నిక్షేపాలు ఉండడంతో ఆ ఖనిజం అత్యధికంగా కలిగిన ఐదు దేశాల్లో ఉక్రెయిక్‌కు స్థానం కల్పించారు. వీటితో పాటు విలక్షణ ప్రయోజనాలు కలిగిన జింక్, కాపర్, లెడ్, నికెల్, కోబాల్ట్, మాంగనీస్ లాంటి ఖనిజాల నిక్షేపాలు కూడా అధికంగా ఉన్న ఉక్రెయిన్‌ను ఆక్రమించాలని రష్యా చూడడం వెనుక ఉన్న బహిరంగ రహస్యంగా అర్థం చేసుకోవాలి. పలు రకాల ఆయుధాలు, విండ్ టర్బైన్లు, ఎలక్ట్రానిక్స్, ఇతర డిజిటల్ యుగ ప్రయోజనాలు కలిగిన 17 రేర్ ఎర్త్ మూలకాల నిధులు ఉక్రెయిన్ భూమాత కడుపున నిల్వ ఉన్నాయి. ఇప్పటికే 63 శాతం ఉక్రెయిన్ బొగ్గు గనులతో పాటు మాంగనీస్/సీసియం/టాంటలమ్/విరళ మృత్తికల నిక్షేపాలను రష్యా ఆక్రమించడం లేదా యుద్ధం పేరుతో ఇతర ఖనిజ గనులను ధ్వంసం చేయడం కొనసాగుతోంది. ఉక్రెయిన్‌పై కాదు, దాని ఖనిజ నిక్షేపాలపై ప్రేమ 21వ శతాబ్దపు పునాదిగా మారిన ప్రధాన ఉనిజాలకు స్వర్గధామంగా నిలుస్తున్న ఉక్రెయిన్‌పై అన్ని అగ్ర దేశాలు దృష్టిని సారించినప్పటికీ అమెరికా మాత్రం మరో అడుగు ముందుకేసి ఇప్పటికే ఉక్రెయిన్‌కు 350 బిలియన్ డాలర్ల మిలటరీ, ఆర్థిక, మానవీయ సహాయం చేసామని (118 బిలియన్ డాలర్ల సహాయం మాత్రమే అందిందని ఉక్రెయిన్ తెలుపడం) దానికి బదులుగా ఖనిజాలను తోడుకునే ఒప్పంద పత్రంపై సంతకం చేయమని, లేనట్టైతే యుద్ధంలో ఓడిపోవలసి వస్తుందని, మేం పక్కకు తప్పుకుంటామనే స్వరంతో ట్రంప్ బెదిరించడం అమెరికా అసలైన ఖ'నిజ' ప్రేమకు తార్కాణంగా నిలుస్తున్నది. రానున్న 10 తరాలు ఈ ఒప్పంద బరువును మోయవలసి వస్తుందని జెలెన్స్కీ తెలపడం కూడా సముచితంగా తోస్తున్నది. రష్యా దండయాత్రతో ఉక్రెయిన్ ఖనిజ నిల్వల మైనింగ్ కార్యక్రమం ఆగిపోవడం లేదా గనులు ధ్వంసం చేయబడడం, లేదా ఆక్రమించడంతో నేడు ఉక్రెయిన్ ఊపిరి ఆడని దుస్థితిలోకి చేరడం గమనిస్తున్నాం. ఉనిజ నిల్వల ఒప్పంద పత్రంపై సంతకం చేయకుండా మధ్యలోనే వాక్అవుట్ చేసిన ఉక్రెయిన్‌ను అమెరికా ఇలాగే వదిలి పెడుతుందని నమ్మడానికి వీలులేదు. ఉక్రెయిన్ దయనీయ స్థితిని చూసి బేషరతుగా సహాయం చేయడానికి బదులు "ఐతే మాకేంటీ" అంటున్న అమెరికా ప్రవర్తనతో దాని పెద్దన్న పాత్ర పలుచబడినట్లు నిపుణులు నిర్ధారణకు రావడం కూడా సముచితంగానే తోస్తున్నది. ఇప్పటికైన ప్రపంచ అగ్రరాజ్యంగా కాలర్ ఎగిరేస్తున్న యూఎస్ నిజమైన నిస్వార్థ ప్రేమ కలిగిన దేశంగా రుజువు చేసుకోవాలని, ప్రపంచ శాంతి స్థాపనకు నిజమైన అడుగులు వేయాలని ప్రపంచ మానవాళి కోరుకుంటున్నది. డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి ఆయువు పట్టు

- **కార్యకర్తలను గౌరవించుకుందాం**
- **ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళండి**
- **నాయకులు ప్రజలతో మమేకమవ్వండి**
- **స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటండి**
- **ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్**
- **గాంధీ భవన్ లో మెదక్ పార్లమెంట్ సమీక్ష సమావేశం**
- **మంత్రులు, ముఖ్యనేతలతో కలిసి పాల్గొన్న నీలం మధు ముదిరాజ్**



పటాన్ చెరు :

కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి ఆయువు పట్టని, కార్యకర్తల శ్రమతోనే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ అన్నారు. మంగళవారం గాంధీ భవన్ లో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొని కాంగ్రెస్ నాయకులకు శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సెక్రటరీ విష్ణునాథ్, మంత్రులు దామోదర్ రాజనరసింహ, కొండ సురేఖ, ముఖ్య నేతలతో కలిసి మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. కార్యకర్తల కష్టంతోనే అధికారంలోకి వచ్చామన్న విషయాన్ని నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్తకు అండగా నిలబడుతూ సంపూర్ణ సహకారం అందించాలని సూచించారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు తీసుకోవాలన్నారు. నాయకులు హైదరాబాద్ నుంచి కదిలి క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేయాలని ఆదేశించారు. ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. నాయకులంతా విబేధాలు పక్కన పెట్టి కలిసికట్టుగా పని చేసి స్థానిక ఎన్నికలలో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ.. మెదక్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో పార్టీ పెద్దలు సూచననలకనుగుణంగా ముందుకు వెళ్తామన్నారు. కార్యకర్తలను గౌరవిస్తూ వారి ప్రతి కష్టసుఖాల్లో అండగా నిలబడి కడుపులో పెట్టి చూసుకుంటానని భరోసా ఇచ్చారు. ఇప్పటికప్పుడు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు చరవేస్తూ ప్రణాళిక బద్ధంగా పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సహకారంతో మెదక్ పార్లమెంట్ పరిధిలో సత్తా చాటుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య నాయకులు నియోజకవర్గ ఇంచార్జిలు, డీసీసీ ప్రెసిడెంట్లు, ఆఫీస్ బేరర్లు, తదితరులు పాల్గొన్నారు.

## టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య విజయోత్సవం సందర్భంగాబీజేపీ నేతలు సంబరాలు



మెదక్ జిల్లా హవేలి ఘన్పూర్ మండలం మార్చి 4 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి హవేలీ ఘనపూర్ మండల ప్రజానీకానికి టీచర్స్ ఓటర్ మహాశయులకు బిజెపి ప్రతి కార్యకర్తకి కృతజ్ఞత తెలియజేస్తూ విజయోత్సవ సంబరాలు ఘనపూర్ మండల శాఖ తరపున మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు వదలపర్తి శ్రీనివాస్ జిల్లా నాయకులు వడ్ల నవీన్ కుమార్ రంజిత్ రెడ్డి కిసాన్ జిల్లా మోర్చా నాయకులు ఈశ్వర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ జవాజి ప్రభు మండల ఉపాధ్యక్షులు నాయక్ వాడి భిక్షపతి బీజేవైఎం నాయకులు నిఖిల్ విష్ణువర్ధన్ రెడ్డి బూత్ అధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు

## మెదక్ ఆరు నెలలుగా వేతనాలు లేవు






మెదక్ మార్చి 4 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి

సంచార పశు వైద్యశాలలో పనిచేస్తున్న సిబ్బందికి వేతనాలు లేక తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు మెదక్ నియోజకవర్గానికి ప్రభుత్వం 2017 లో 1962 సంచార పశు వైద్యశాలను ఏర్పాటు చేశారు అందులో ఒక డాక్టర్ కెప్టెన్ హెల్పర్ నలుగురు సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు వారికి ఆరు నెలలుగా వేతనాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి తమ వేతాను విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు

## ఉద్యోగ ఉపాధ్యాయులకు సెల్యూట్. బిజెపి కార్యకర్తలకు హాట్సాఫ్



టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి చరిత్రను సృష్టించింది..మల్క కొమురయ్య ది చారిత్రక విజయం...టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తపస్ ప్రధాన భూమిక పోషించింది..317 జీవో కు వ్యతిరేకంగా కొట్లాడిన బిజెపి ని, మోడీ ప్రభుత్వ పాలనపై ఉన్న విశ్వాసాన్ని ఉపాధ్యాయులు ఈ ఎన్నికల్లో చూపెట్టారు.కాంగ్రెస్ , బిఆర్ఎస్ లు రెండు ఒక్కటై ఎన్ని కుట్రలు చేసిన ఉపాధ్యాయులు తిప్పి కొట్టి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారు.ఎన్నికలు స్ఫూర్తిగా మారాయి...తెలంగాణలో బిజెపి శకం ఆరంభమైంది... లోకల్ బాడీ ఎలక్షన్స్ లో బిజెపి దమ్ము చూపిస్తాంరాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో , దిశ నిర్దేశంలో ఇది మూడో విజయం మల్కా కొమురయ్య విజయం నరేంద్ర మోడీకి, బిజెపి కార్యకర్తలకు, తపస్ కి అంకితం కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి..బిజెపి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ కూడా గెలుస్తున్నాం...కరీంనగర్లో టీచర్స్ ఎమ్మెల్సీ గెలుపు విజయోత్సవ ర్యాలీ సందర్భంగా బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి , కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు..ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్, మెదక్ , అదిలాబాద్ శాసనమండలి ఉపాధ్యాయ ఎన్నికల్లో బిజెపి చరిత్ర సృష్టించిందని , టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య ది చారిత్రక విజయమని , ఎన్నికల్లో బిజెపికి అండగా నిలిచిన ఉపాధ్యాయులకు సెల్యూట్ చేస్తున్నామని, రేయింబవళ్లు కష్టపడిన బిజెపి కార్యకర్తలందరికీ శిరస్సు వంచి వందనాలు తెలియజేస్తున్నట్లు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి , కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ తెలిపారు. బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య గెలుపు విజయోత్సవ ర్యాలీ మంగళవారం రోజున కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయం నుండి కోర్టు చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ జరిగిన టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి మల్క కొమరయ్య విజయం కోసం తపస్ ప్రధాన భూమిక పోషించిందన్నారు. తపస్ నాయకత్వం ఈ ఎన్నికల్లో కష్టపడిన తీరును, దూకుడు చూసి ప్రస్తుతం ఉపాధ్యాయ సంఘాల్లో అలజడి మొదలైందని , ప్రస్తుతం ఎంతోమంది ఉపాధ్యాయులు తపస్ వైపు చూస్తున్నారన్నారు. ప్రధానంగా ప్రధాని నరేంద్ర మోడీ పాలను నమ్మి ఓటు వేస్తామని, 12 లక్షల 70 వేల టాక్స్ ఎగ్జామ్షన్ మరిచిపోమని ఎంతోమంది ఉపాధ్యాయులు ప్రచార సందర్భంగా తెలియజేశారని , శక్తివంతమైన దేశంగా భారతదేశాన్ని తీర్చిదిద్దుతున్న మహానీయుడు మోడీ పట్ల ఉన్న అభిమానాన్ని ఉపాధ్యాయులు ఎన్నికల్లో చూపించారని, వారందరికీ బిజెపి పక్షాన వందనాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. అభ్యర్థిని నిలబెట్టలేని కాంగ్రెస్ , బి ఆర్ఎస్ లు బిజెపిని ఒడగొట్టడానికి అనేక కుట్రలు చేశాయని, ఆ రెండు పార్టీలు ఎన్నికల్లో ఒకటయ్యాయని , లోపాయి కారి ఒప్పందాలతో కోట్ల రూపాయలను పుట్నాలు పంచినట్టు పంచిన వాళ్లకు వ్యతిరేక తీర్పునిచ్చారన్నారు. 317 జీవో కోసం వ్యతిరేకంగా ఆనాడు కరీంనగర్ లో కొట్లాడిన బిజెపి కార్యకర్తలను ఉపాధ్యాయులు మర్చిపోలేదన్నారు. ఆరోజున కెసిఆర్ కు భయపడి ఏ ఉపాధ్యాయ సంఘం కూడా కొట్లాడడానికి ముందుకు రాలేదని , కేవలం తపస్ ఒక్కటే ఉపాధ్యాయులకు అండగా నిలిచిందన్నారు. ఉపాధ్యాయులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకతను రాష్ట్ర ప్రభుత్వం గ్రహించాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ , పిఆర్సి , 5 డి ఎ , గ్రాటివిటీ, పెన్షన్ లాంటి అనేక విషయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వివరిస్తున్న తీరుపై బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. ఉద్యోగ, ఉపాధ్యాయులను కాంగ్రెస్ ప్రభుత్వం గోసపెడుతుందన్నారు. ఉద్యోగులకు రావాల్సిన ప్రమోషన్లను తప్పకుండా ఇవ్వాలన్నారు. పైసలు ఆపడానికి గత కెసిఆర్ లాంటి మూరు?డు 58 సంవత్సరాల నుండి 61 సంవత్సరాల వరకు వయో పరిమితిని పెంచారని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధానాన్ని అవలంబిస్తే ఆ ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ కు ఇబ్బంది పడుతున్నారాన్నారు. విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా కళాశాల యాజమాన్యాలు ఇబ్బంది పెడుతున్నాయని , దీనికి ప్రధాన కారణం ఫీజు రియంబర్స్మెంట్ బకాయి లేనన్నారు. దాదాపు 7,000 కోట్ల రూపాయలు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాల్సి ఉందన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి , ఎంతోమంది మంత్రులు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రచారం చేయడానికి వచ్చిన ఆ ఎన్నికల్లో కూడా వారికి నిరాశ ఎదురవుతుందని, ఈ ఎన్నికల్లో కూడా బిజెపి అభ్యర్థి మనస్ఫూర్తిగా గెలవాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు , కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో, దిశా నిర్దేశంలో ఇది మూడో విజయమన్నారు. ఇలాంటి విజయాలు ఇంతటితో ఆగవని , తెలంగాణలో బిజెపి శకం ఆరంభమైందని, కిషన్ రెడ్డి నాయకత్వంలో లోకల్ బాడీ ఎలక్షన్స్ లో బిజెపి శక్తి చాటి చెబుతామని, వార్డు మెంబర్ మొదలుకొని సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి, మున్సిపల్ కౌన్సిలర్, చైర్మన్, మేయర్ ఎన్నికల్లో పార్టీ క్యాడర్ ను గెలిపించాల్సిన బాధ్యత మాపై ఉందన్నారు.

# అదనపు కట్నం వేధింపులకు నవ వధువు ఆత్మహత్య..



**వికారాబాద్ జిల్లా :**పెళ్లి జరిగి ముచ్చటగా మూడు నాళ్ళు గడిచాయో లేదో నవ వధువు ఉరేసుకొని మరణించిన ఘటన రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వికారాబాద్ జిల్లా తోర్ మామిడికి చెందిన కమలాపురం దేవిక పూణెలో ఎంబీఏ పూర్తి చేసి హైదరాబాద్ లోని ఓ కంపెనీలో సాఫ్ట్?వేర్ ఉద్యోగం చేస్తుంది. ఆమె వయస్సు ప్రస్తుతం 25 సంవత్సరాలు. ఈ క్రమంలోనే మంచిర్యాలకు చెందిన సద్గుర్తి సతీశ్ చంద్ర ఆమెతో కలిసి అదే సంస్థలో పనిచేస్తున్నాడు. ఆ పరిచయం కాస్త ప్రేమగా మారడంతో ఇరువైపుల పెద్దలను ఒప్పించి గతేడాది ఆగస్టు 23న గోవాలో వివాహం చేసుకున్నారు.ఇక వివాహం తర్వాత ప్రశాంతి హిల్స్ లోని ఓ అపార్ట్?మెంట్?లో కాపురం పెట్టారు ఈ కొత్త జంట. అయితే పెళ్లి అయిన కొద్దిరోజులకే భార్యాభర్తల మధ్య గొడవలు మొదలయ్యాయి. ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో దేవిక, సతీశ్ ఇంట్లో గొడవ పడ్డారు. దీంతో మనస్తాపానికి గురైన దేవిక తన గదిలోకి వెళ్లి గడియ పెట్టుకుంది. మరునాడు కూడా తలుపులు తీయకపోవడంతో బద్దలుకొట్టి చూడగా, ఫ్యాన్ కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొని కనిపించింది.తెలంగాణ రాజకీయాల్లో కీలక మలుపు..!!స్థానికుల సమాచారంతో రాయదుర్గం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అయితే దేవిక మృతి పట్ల ఆమె కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కట్నం కోసం శరత్ తమ కూతురు దేవికను వేధించేవాడని దేవికా తల్లి ఆరోపిస్తున్నారు. 5 లక్షల కట్నం 15 తులాల బంగారం ఇచ్చిన కూడా అదనపు కట్నం కోసం వేధించడంతో మానసికంగా కృంగిపోయి దేవిక ఆత్మహత్యకు పాల్పడి నట్లుఎ –పోతున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# కిరణ్ రాయల్ తో లక్ష్మీరెడ్డి రాజీ ఫుల్ యూటర్న్-ఇరికించింది ఆయనే ?



**తిరుపతి :**తిరుపతికి చెందిన జనసేన నేత, పార్టీ ఇన్ ఛార్జ్ కూడా అయిన కిరణ్ రాయల్ పై రెండు నెలల క్రితం తీవ్ర ఆరోపణలు వచ్చాయి. లక్ష్మీ రెడ్డి అనే మహిళతో ఆయన సన్నిహితంగా ఉన్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పాటు బాధిత మహిళ మీడియా ముందుకు వచ్చి తీవ్ర ఆరోపణలు చేశారు. కిరణ్ రాయల్ తన వద్ద డబ్బు తీసుకుని, తనను వాడుకుని వదిలేశారంటూ ఆరోపించారు. ఆ తర్వాత చెక్ బౌన్స్ కేసులో జైపూర్ కేసులు ఆమెను అరెస్టు చేసినా బెయిల్ పై బయటికి వచ్చి కిరణ రాయల్ తో లావాదేవీల ఆధారాలు బయటపెట్టారు. ఇవాళ అనూహ్యంగా లక్ష్మీరెడ్డి యూటర్న్ తీసుకున్నారు.తిరుపతిలో హఠాత్తుగా ప్రెస్ మీట్ పెట్టిన లక్ష్మీరెడ్డి.. కిరణ్ రాయల్ తో వివాదాన్ని రాజీ చేసుకున్నట్లు ప్రకటించారు. కిరణ్ రాయల్ తో ఆర్థిక లావాదేవీలు సర్దుబాటు చేసుకుంటున్నట్లు తెలిపారు. తన కుటుంబ సమస్యల వల్లే బయటకు వచ్చాను, కానీ రాజకీయ పార్టీలు తనను వాడుకున్నాయని ఆరోపించారు. రెండు పార్టీల వాళ్ళు ట్రోల్స్ చేసుకున్నారన్నారు. తన సమస్యను వేరే వాళ్లు రాజకీయం కోసం వాడుకున్నారని, దీంతో తనకు సంబంధం లేదన్నారు.ఒక్క వీడియో తప్ప మిగతావి తాను విడుదల చేయలేదని లక్ష్మీరెడ్డి తెలిపారు. కొన్ని పాత వీడియోలు బయటకు వచ్చాయని, జనసేన పార్టీ నేతలే డబ్బులు ఇప్పిస్తామని తన దగ్గర వీడియోలు తీసుకున్నారని ఆరోపించారు. వారి నుంచే ఇవి బయటకు వచ్చాయన్నారు. వీడియోల్లో ఏం మార్పులు చేసి బయటకు వదిలారో తనకు తెలియదన్నారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు హస్తం ఇందులో ఉందన్నారు. వీటితో తనకు సంబంధం లేదన్నారు. పార్టీల పరంగా ఉన్న విభేధాల్లోకి తనను లాగారన్నారు.తనకు చాలా డ్యామేజ్ జరిగిందన్నారు.

# కరెంటు ఛార్జీల పెంపు..! మండలిలో సర్కార్ క్లారిటీ



**అమరావతి:**ఏపీలో గత వైసీపీ ప్రభుత్వం పెంచిన కరెంటు ఛార్జీల్ని తగ్గిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆ తర్వాత వాటిని తగ్గించకపోగా పెంచుతూ పోతోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇవాళ శాసన మండలిలో ఇదే అంశంపై వైసీపీ ఎమ్మెల్సీలు ప్రభుత్వాన్ని నిలదీశారు. పెంచిన కరెంటు ఛార్జీల్ని తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీంతో విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవి వారికి సమాధానం ఇచ్చారు.ఇవాళ శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో కరెంటు ఛార్జీల పెంపుపై ప్రభుత్వాన్ని వైసీపీ ఎమ్మెల్సీలు నిలదీశారు.సర్దుబాటు ఛార్జీల పేరుతో 15 వేల కోట్ల భారం మోపారని ఆరోపించారు. గతంలో టీడీపీ ప్రభుత్వం ఇలాగే 20 వేల కోట్లు సర్దుబాటు ఛార్జీలు విధించి వెళ్లిపోతే వైసీపీ ప్రభుత్వం మాఫీ చేసిందన్నారు. రేట్లు పెంచకుండా ట్రూఅప్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

# వైసీపీ దిశ యాప్ స్థానంలో కూటమి కొత్త యాప్ ఇదే..!

**హైదరాబాద్ :**ఏపీలో మహిళల భద్రతకోసమంటూ గత వైసీపీ ప్రభుత్వం దిశ యాప్ ను తీసుకొచ్చింది. భారీ ఎత్తున మహిళలతో పాటు పురుషులతోనూ ఈ యాప్ ను డౌన్ లోడ్ చేయించారన్న విమర్శలు కూడా ఎదుర్కొంది. అయితే అంతే స్థాయిలో మహిళల్ని వేధింపుల నుంచి కాపాడిన సందర్భాలు కూడా ఉన్నాయి. హైదరాబాద్ లో జరిగిన దిశ ఘటన తర్వాత అప్పట్లో వైఎస్ జగన్ తెచ్చిన ఈ యాప్ ను పక్కనబెట్టేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. ఈ మేరకు మండలిలో హోంమంత్రి ప్రకటన చేశారు.వైసీపీ దిశ యాప్ స్థానంలో తాము శక్తి యాప్ తీసుకొస్తున్నట్లు హోంమంత్రి వంగలపూడి అనిత ప్రకటించారు.



వైసీపీ తెచ్చిన దిశ యాప్ తో మగవాళ్లకు మాత్రమే ప్రయోజనం కలిగిందని, కానీ తాము తెచ్చే శక్తి యాప్ తో మహిళలకు ప్రయోజనం కలుగుతుందని అనిత తెలిపారు. కాబట్టి అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజైన మార్చి 8న తాము శక్తి యాప్ ను మహిళల కోసం ప్రారంభిస్తామని ఇవాళ శాసన మండలిలో ప్రకటించారు.శోభనం జరిగిన మూడో రోజే బిడ్డకు జన్మనిచ్చిన పెళ్లి కూతురు.. తండ్రి ఎవరో తెలుసా..?పని చేసే ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల గురించి వైసీపీ ఎంఎల్సీ వరుదు కళ్యాణి అడిగిన ప్రశ్నకు హోంమంత్రి సమాధానం ఇచ్చారు. ఇందులో పని ప్రదేశాల్లో మహిళల భద్రత కోసం 2013 పీఓఎస్‌హెచ్ చట్టం అమలు చేస్తామన్నారు.మహిళల రక్షణే ధ్యేయంగా ప్రతి ఫిర్యాదుపై కేసు నమోదు చేసే వ్యవస్థ అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్త్రీ,శిశు సంక్షేమ శాఖ పని ప్రదేశాల్లో చట్టపరమైన పరిణామాల అవగాహన కోసం అవగాహన వెల్లడించారు.

# మనసు మార్చుకున్న జీవీ రెడ్డి నెక్స్ట్ స్టెప్..

**అమరావతి:**జీవీ రెడ్డి నెక్స్ట్ స్టెప్ ఏంటి. కూటమి ప్రభుత్వంలో ఫైబర్ నెట్ ఛైర్మన్ పదవికి రాజీనామా చేసిన జీవీ రెడ్డికి ఊహించని విధంగా టీడీపీ కేడర్ నుంచి మద్దతు లభించింది. ఆయన రాజీనామాను క్షణాల్లో ఆమోదించటం పార్టీ శ్రేణులకు నచ్చ లేదు. రాజీనామా తరువాత తాజాగా బడ్జెట్ పైన జీవీ రెడ్డి తొలి సారి స్పందించారు. చంద్రబాబు పైన తన గౌరవం చాటుకున్నారు. దీంతో, తిరిగి జీవీ రెడ్డి టీడీపీలో రీ ఎంట్రీ ఇస్తారనే చర్చ సాగింది. అయితే.. జీవీ రెడ్డి తన రాజకీయ భవిష్యత్ పైన స్పష్టమైన ప్రణాళికతో ఉన్నట్లు స్పష్టం అవుతోంది.

రాజీనామా నిర్ణయంతోఫైబర్ నెట్ ఛైర్మన్ జీవీ రెడ్డి తాజాగా తన పదవితో పాటుగా టీడీపీకి రాజీ నామా చేసారు. ఫైబర్ నెట్ లో చోటు చేసుకున్న పరిణామాలు.. అక్కడ ఐఏఎస్ అధికారి తన నిర్ణయాలను అమలు చేయకపోవటం పైన జీవీ రెడ్డి మీడియా సమక్షంలో కీలక వ్యాఖ్యలు చేసారు. ఈ వ్యవహారాన్ని పార్టీ నాయకత్వం సీరియస్ గా తీసుకుంది. అంతర్గతంగా చర్చించాల్సిన అంశా లను ప్రభుత్వానికి డామేజ్ చేసే విధంగా ఓపెన్ గా మాట్లాడటం పైన మందలించినట్లు సమాచారం. దీంతో, జీవీ రెడ్డి తన పదవితో పాటుగా పార్టీకి రాజీనామా చేసారు. తాను భవిష్యత్ లో ఒక ఏ పార్టీలో చేరనని జీవీ రెడ్డి స్పష్టం చేసారు. బడ్జెట్ పైన చేసిన ట్వీట్ లో మాత్రం



చంద్రబాబు పైన గౌరవం చాటుకునే లా కీలక వ్యాఖ్యలతో మరోసారి చర్చకు కారణమయ్యారు. జీవీ రెడ్డి రాజీనామా పైన టీడీపీ కేడర్ స్పందించింది.కేడర్ మద్దతుజీవీ రెడ్డి రాజీనామాకు ఆమోదించటం పైన కేడర్ ముక్తకంఠం తో ఖండించింది. చంద్రబాబు, లోకేష్ ను పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించారు. పార్టీ కోసం పని చేసే నేతలు, కేడర్ కంటే అధికారులకే ప్రాధాన్యత ఇస్తారా అంటూ నిలదీసారు. ఆత్మగౌరవం కోసమే జీవీ రెడ్డి రాజీనామా చేసారంటూ.. ఆయనకు మద్దతుగా నిలిచారు. జీవీ రెడ్డిని వెంటనే పార్టీలోకి తీసుకోవాలన్న డిమాండ్ చేసారు. అధికారంలో లేనప్పుడే పార్టీ కోసం పోరాడిన వ్యక్తి.. ఇప్పుడు రాజీనామా చేయడంపై టీడీపీ పెద్దలే సమీక్ష చేసుకోవాలని చురకలు అంటించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పార్టీ నాయకత్వం పైన కేడర్ ఈ స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేయటంతో ఒక్క సారిగా జీవీ రెడ్డికి అనూహ్య మద్దతు లభించింది. దీంతో, జీవీ రెడ్డి తిరిగి టీడీపీలోకి ఎంట్రీ ఇస్తున్నారనే ప్రచారం సాగింది.ఏం చేయబోతున్నారుజీవీ రెడ్డి తాజాగా బడ్జెట్ లో ప్రభుత్వ ఆలోచనలను.. తనకు అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు అనుకూలం గా వ్యాఖ్యలు చేసారు. దీంతో, ఇక జీవీ రెడ్డి పార్టీలోకి వస్తారనే ప్రచారానికి బలం పెరిగింది. తిరిగి ఆయనకు నామినేటెడ్ పదవి కాకుండా.. మరింత ప్రాధాన్యత ఇస్తారనే వాదన వినిపించింది. ఇక, ఇప్పుడు జీవీ రెడ్డి టీడీపీలో రీ ఎంట్రీ ఇచ్చే అవకాశం లేదని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. బీజేపీ లోకి జీవీ రెడ్డి వెళ్లే అవకాశం ఉందనే ప్రచారం సాగింది. కూటమిలో ఉన్న టీడీపీ నుంచి బయటకు వచ్చి బీజేపీలో చేరే ఛాన్స్ ఉండదని వారు కొట్టి పారేస్తున్నారు. మరి కొంత కాలం రాజకీయాలకు దూరంగా ఉంటూ.. ఆ తరువాత పరిణామా లకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలనే ఆలోచనలో ఉన్నట్లు స్పష్టం చేస్తున్నారు. దీని ద్వారా ఇక రాజకీయాలకు దూరంగా ఉండాలనే నిర్ణయం నుంచి జీవీ రెడ్డి మనసు మార్చుకున్నట్లు కనిపిస్తోంది.

# కాలి నడక మార్గంలో వచ్చే భక్తులకు టీటీడీ బిగ్ అలర్ట్



**తిరుమల:** తిరుమలలో నడకమార్గంలో వచ్చే భక్తులకు టీటీడీ అలర్ట్ జారీ చేసింది. ఈ మధ్య కాలంలో తరచూ చిరుతల సంచారంతో టీటీడీ అప్రమత్తం అయింది. తాజాగా నడకమార్గంలో గాలి గోపురం వద్ద తెల్లవారు జాము వేళ చిరుత సంచారం సీసీ కెమేరాల్లో రికార్డు అయింది. రాత్రి జూ పార్క్ మార్గంలో సంచరించిన చిరుత.. ఆ తరువాత మెట్ల మార్గంలో కనిపించటంతో తాజాగా అటవీ శాఖ అధికారులు వెంటనే టీటీడీ ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో, టీటీడీ భక్తులకు కీలక సూచనలు చేసింది.తిరుమల నడక మార్గంలో భక్తులు అప్రమత్తంగా ఉండాలని టీటీడీ సూచించింది. సోమవారం రాత్రి తిరుపతిలోని జూ పార్క్ రోడ్ లో చిరుత సంచారం గుర్తించారు. సోమవారం అర్ధరాతి అలిపిరి కాలిబాట మార్గంలో గాలి గోపురం వద్ద చిరుత సంచరించినట్లు సీసీ కెమేరాల్లో కనిపించ టంతో వెంటనే స్థానిక దుకాణ దారులు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. వెంటనే టీటీడీ ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. అయితే, ఈ రెండు ప్రాంతాల్లో గుర్తించిన చిరుతలు ఒక్కటేనా.. వేర్వేరా అనేది అధికారులు తేల్చే పనిలో ఉన్నారు. కాలి నడక మార్గంలో గతంలో ఒక బాలుడు గాడ పడటం.. ఒక బాలిక ప్రాణాలు కోల్పోవటంతో టీటీడీ అప్పటి నుంచి చిరుతల సంచారం పైన ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది.చిరుత సంచారంతో టీటీడీ భక్తులను తాజా అప్రమత్తం చేసింది. మధ్యాహ్నం రెండు గంటల వరకే 12 ఏళ్ల లోపు పిల్లలను నడక మార్గంలో అనుమతించాలని నిర్ణయించారు. మధ్యాహ్నం అనంతరం భక్తులు గుంపులుగా నడక మార్గంలో వెళ్లాలని స్పష్టం చేసారు. తిరుమల ఘాట్ రోడ్డులో వన్య మృగాల కదలికలు గుర్తించేందుకు ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేసారు.ప్రత్యేకంగా వీటి కదలికలను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. శ్రీవారి మెట్టు మార్గం, అలిపిరి కాలిబాట, ఘాట్ రోడ్డుల్లో చిరుత పులి సంచారం కలవర పెడుతోంది. కాగా, టీటీడీ మాత్రం భక్తుల కు ఎలాంటి ఆందోళన అవసరం లేదని.. టీటీడీ అన్ని చర్యలు తీసుకుంటుందని భరోసా ఇస్తోంది.

# ఏపీలో కొత్త రేషన్ కార్డులపై షాక్ అసెంబ్లీలో తేల్చేసిన సర్కార్..!

**అమరావతి:**ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చాక కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న వారికి ప్రభుత్వం బిగ్ షాకిచ్చింది. అసెంబ్లీ వేదికగా ఇవాళ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దీనిపై క్లారిటీ ఇచ్చేశారు. రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వ నిర్ణయం ఏంటో నాదెండ్ల మనోహర్ చెప్పేశారు. బీజేపీ సభ్యులు ఈశ్వరరావు, విష్ణుకుమార్ రాజు, పార్థసారథి అడిగిన ప్రశ్నలపై స్పందిస్తూ నాదెండ్ల క్లారిటీ ఇచ్చారు. దీంతో కొత్తగా ఇప్పట్లో కార్డుల జారీ లేనట్లేనని తేలిపోయింది.ప్రస్తుతం బియ్యం కార్డులు ఈకేవైసీ నిర్వహణలో ఉన్నందున సేవలు నిలిపివేసినట్లు నాదెండ్ల మనోహర్ తెలిపారు. కొత్త బియ్యం కార్డులకు, కార్డుల విభజనకు వీలు కల్పించే ప్రతిపాదనలు ఉన్నట్లు తెలిపారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం మార్చి 31 కల్లా ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. కాబట్టి ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాతే కొత్త కార్డుల జారీ ఉంటుందని చెప్పకనే చెప్పేశారు.“ఏపీలో భవన నిర్మాణదారులకు గుడ్ న్యూస్..! సెల్ఫ్ డిక్లరేషన్ తోనే..”ప్రభుత్వం ఎప్పుడూ పేద కుటుంబాలకు అండగా నిలబడాలని మాత్రమే కోరుకుంటోందని నాదెండ్ల తెలిపారు. రాష్ట్రంలో కోటీ 46లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని, దీని ద్వారా 4 కోట్ల మందికి పైగా కుటుంబ సభ్యులకు తాము రేషన్ సాయం అందిస్తున్నట్లు తెలిపారు. జాతీయ ఆహార భద్రత చట్టం, కేంద్రం ఇచ్చే మార్గదర్శకాల ఆధారంగా వీటి అర్హత నిబంధనలు పెట్టామన్నారు.రేషన్ కార్డుతోనే అన్నీ వస్తాయని లబ్దిదారులు భావిస్తున్నారని, అందుకే దాన్ని రైస్ కార్డుగా మార్చాలని భావిస్తున్నట్లు పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల



మనోహర్ అసెంబ్లీలో వెల్లడించారు. 4 కోట్లకు పైగా లబ్దిదారులకు తాము రేషన్ కార్డులు ఇస్తున్నామని, కానీ కేంద్రం నుంచి మాత్రం 61 శాతం సాయం అందుతోందన్నారు.

# గ్రాడ్యుయేట్స్ ఫెయిల్యూర్! విద్యావంతుల ఓట్లన్నీ ఫసక్




**కరీంనగర్ :** పెద్దల సభకు సభ్యులను ఎన్నుకోవడానికి రాజ్యాంగం విద్యావంతులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక అవకాశం ఇచ్చింది. అందులో భాగంగా ఉపాధ్యాయ, పట్ట భద్రుల నియోజకవర్గాలను ఏర్పాటు చేసి ఆయా నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్సీలను ఎన్నుకుంటారు. పట్టభద్రుల నియోజకవర్గం నుంచి డిగ్రీ పూర్తయిన వారు తమ ఓటు హక్కు వినియోగించుకుంటారు. ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి ఉపాధ్యాయులు తమ ఓటు హక్కు వినియోగించుకుంటారు. అయితే.. ఈమధ్య కాలంలో ఈ రెండు నియోజకవర్గాల నుంచి చెల్లని ఓట్లు అధికంగా కనిపించడంతో పలువురు ఆశ్చర్యపోతున్నారు. వీళ్లు విద్యావంతులా? అని ముక్కు మీద వేళ్లు వేసుకుంటున్నారు. నిజంగా డిగ్రీ పాస్ అయ్యారా? అనే సందేహాలు చాలా మంది నుంచి వినిపిస్తున్నాయి. అలాగే.. కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ టీచర్ ఎమ్మెల్సీ కౌంటింగ్‌లో 879 చెల్లని ఓట్లున్నాయి. నల్లగొండ-వరంగల్-మెదక్ టీచర్ ఎమ్మెల్సీ కౌంటింగ్‌లోనూ 492 ఓట్లు ఫెయిల్ అయ్యాయి. కొంతమంది ఉపాధ్యాయులు కూడా అవగాహన లోపంతో ఓటేసినట్టు తెలుస్తోంది.సాధారణ ఓటింగ్ కంటే డిఫారెంట్..శాసనసభ ఎన్నికల్లో ఈవీఎం వినియోగిస్తుంటారు. కాబట్టి పెద్ద సమస్య లేదు. మండలి ఎన్నికల్లో ఓటింగ్ వేయడం డిఫారెంట్. కౌంటింగ్ కేంద్రంలో ఉన్న పెన్ను తీసుకుని అభ్యర్థికి ఎదురుగా ఉన్న బాక్సులో 1, 2, 3 అంకెలు వేయాలి. ఒకవేళ రోమన్ అంకెలు వేసినా.. బ్యాలెట్‌పై ఏమైనా రాసినా ఆ ఓటు చెల్లదు. ఈ ఓటింగ్ ఎలా వేయాలనేదానిపై అభ్యర్థులు ఒకవైపు, అధికారులు మరోవైపు ప్రచారం చేస్తునే ఉన్నారు.పెద్ద మొత్తంలో చెల్లని ఓట్లు..ఈ సారి జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పెద్ద మొత్తంలో చెల్లని ఓట్లు నమోదయ్యాయి. దీంతో గెలుపు బాట పట్టాల్సిన అభ్యర్దుల లెక్కలు తారుమారుకావడంతో తలలు పట్టుకుంటున్నారు. దేశంలో ఎన్నికలను ఓ పండుగలా చూస్తారు. భవిష్యత్తు నిర్మాణానికి మంచి నాయకులను ఎన్నుకోవడం కీలకమని నమ్ముతారు. అందుకే ఊరూ వాడా అందరూ దండుగా కదిలొచ్చి ఓటు హక్కు వినియోగించుకుంటారు. అక్షర జ్ఞానం లేని నిరక్షరాస్యులు కూడా ఓటు ఎలా వేయాలో తెలుసుకొని మరీ తమ హక్కు కాపాడుకుంటారు. తమకు నచ్చిన అభ్యర్థులకు ఓట్లు వేస్తుంటారు. అయితే.. నిరక్షరాస్యులు ఇంత సులువుగా చేసిన పని గ్రాడ్యుయేట్లు చేయలేకపోతున్నారని చాలామంది కామెంట్స్ చేస్తున్నారు. సరిగ్గా ఓటు వేయకుండా గందరగోళం నెలకొనేలా చేస్తున్నారు. కొందరు బ్యాలెట్ పేపర్ల మీద రైట్ గుర్తుపెట్టగా.. ఇంకొందరు బ్యాలెట్ పేపర్ తిరగేసి అంకెలు వేశారు. చెల్లని ఓట్ల ఇష్యూతో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అవుతోందని సమాచారం.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..